క్లుప్తంగా

కమ్యూనిటీ భవనాలకు శంకుస్థాపన



కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

బీబీనగర్ : మండలంలోని రాఘవాపురం, రహీమ్‌ఖాన్‌గూడెం, రుద్రవెల్లి, పెద్ద పలుగు తండా గ్రామాల్లోని కమ్యూనిటీ భవనాలకు సోమవారం జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. లక్ష్మిదేవిగూడెంలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం బీబీనగర్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవికుమార్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలచందర్, వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన జినుకల నరేష్‌కు మంజూరైన రూ.28 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్, యాదాద్రి జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కొండా సోంమల్లు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండీ సాజిద్ పాష, బండి వెంకటేష్, అశ్రఫ్‌జాని, ఎలుగు సత్తయ్య, యాదగిరి, ఎలుగు సోమయ్య, గుండు యాదయ్య, కట్కూరి అంజిరెడ్డి, ఎలుగు గంగమల్లు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవివెంకటేష్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, అడెపు బాలస్వామి, పంతం కృష్ణ, కౌన్సిలర్లు కందుల శ్రీకాంత్, బేతిరాములు, రాజేష్, బింగి రవి, పత్తి వెంకటేష్, శ్రీనివాస్, పూల శ్రవణ్, సంపత్, అంజన్‌కుమార్, ఇందర, రమణ, ప్రవీణ్, శ్రీకాంత్, సంపత్, నాగరాజు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. అనంతరం వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొడుగుల పంపిణీ

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధి 12వ వార్డులోని చిరువ్యాపారులకు సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి ప్రవీణ్, కూరెళ్ల ఇంద్రశేఖర్, రమేష్, సైదులు, నాగరాజు, ఆనంద్, బందెల శ్రీను, చుక్క అశోక్, సూరారం నర్సింహ, మెంట స్వామి పాల్గొన్నారు.

పక్షులకు నీటి వసతి కల్పించాలి

చౌటుప్పల్ : పక్షులకు నీటి వసతి కల్పించాలని ట్రినిటీ స్కూల్ చైర్మన్ కె.వి.బి.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. పక్షులకు నీటి వసతి కల్పించేందుకు అవసరమైన మట్టి పాత్రలను సోమవారం పాఠశాల ఉపాధ్యాయ బృందానికి , సిబ్బంది, స్థానికులకు అందజేశారు. కార్యక్రమంలో శివరాణి, మాలిక్, శ్రీవాణి, స్వప్న, లోవకుమారి, కొండమ్మ, నీరజ, అనూష, సునిత ఉన్నారు.

రోగులకు 'పరీక్ష'



కంటి పరీక్షల కోసం బారులుదీరిన రోగులు

భువనగిరి : జిల్లా కేంద్ర ఆస్పత్రిలో కంటి వెలుగు పరీక్షలకు వచ్చిన వారికి నిరీక్షణ తప్పడం లేదు. సోమవారం ఉదయం 10 దాటినా డాక్టర్ రాకపోవడంతో అప్పటికే లైన్‌లో నిల్చున్న రోగులు వేచి చూశారు. వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అలాగే లైన్‌లో నిల్చున్న వారి వద్ద భవనం కప్పు నుంచి నీరు కారడంతో ఇబ్బంది పడ్డారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

రామన్నపేట : మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరవుతారని తెలిపారు.

హరితహారానికి మొక్కల పెంపకం

- 34నర్సరీల్లో పెంచుతున్న 3లక్షల 40 వేల మొక్కలు
- సంరక్షణకు ప్రత్యేక చర్యలు
- ఎండ తీవ్రతను తట్టుకునేందుకు షేడ్‌నెట్‌ల ఏర్పాటు

బొమ్మలరామారం : రాష్ట్ర ప్రభుత్వం అడవుల శాతాన్ని పెంచడమే లక్ష్యంగా హరితహారం పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది మండలంలోని 34 గ్రామ పంచాయతీల్లోని నర్సరీల్లో హరిత హారం కోసం మొక్కల పెంపకాన్ని చేపట్టారు. ఒక్కో నర్సరీలో 10 వేల చొప్పున మొక్కలు మొత్తం 3లక్షల 40 వేల మొక్కలను పెంచుతున్నారు. ప్రతీ నర్సరీలో పూల మొక్క లు, షోకేజ్ మొక్కలు, గుల్మోర్, సీమ చింత, సీతాఫలం, చైనా బాదాం టేకు, నిమ్మ జాతుల మొక్కల పెం పకం చేపడుతున్నారు.

షేడ్ నెట్‌ల ఏర్పాటు..

వేసవిలో ఎండల తీవ్రతకు మొక్కలు ఎండిపోకుండా నర్సరీల్లో షేడ్‌నెట్‌లను ఏర్పాటు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్‌లు మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అన్ని గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్‌లు, ట్యాంకర్‌లు ఉండడంతో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో మొక్కలకు నీరందిస్తున్నారు.



ఫక్కీరుగూడ నర్సరీలో ఏర్పాటు చేసిన షేడ్ నెట్‌లు

వర్షాలు కురిసే నాటికి..

తొలకరి వర్షాలు కురిసే సమయానికి నర్సరీల్లో పెంచుతున్న అన్ని రకాల మొక్కలను నాటేందుకు అందుబాటులో ఉండేవిధంగా మొక్కలు పెంపకం చేస్తున్నారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేయనున్నారు. చేసేందుకు పలు రకాల పూలు, పండ్ల మొక్కలను సిద్ధం చేస్తున్నారు.వీటితో పాటు గతంలో నాటిన మొక్కలు చనిపోయిఉంటే వాటి స్థానంలో వంటి పలు రకాల మొక్కలను అందుబాటులో ఉంచనున్నారు.



పెద్ద పర్వతాపూర్‌లోని నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ సరిత (ఫైల్)

షేడ్ నెట్‌లను ఏర్పాటు చేయించాం



హరితహారంలో మొక్కలు నాటేందుకు మండలంలోని 34 గ్రామ పంచాయతీల్లో మొక్కల పెంపకం చేపట్టాం. కొన్ని నర్సరీలలో విత్తనాలు మొలకెత్తకుంటే మళ్లి విత్తాలని ఆదేశించారు. ఎండల తీ వ్రత దృష్ట్యా మొక్కలకు అవరమైన నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్ర తి నర్సరీలో షేడ్ నెట్‌లను ఏర్పాటు చేయించాం.

– బానోత్ సరిత, ఎంపీడీఓ

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

- రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

మోత్కూరు : మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆలయ వార్షిక ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామచంద్రు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, రైతు సంఘం కోఆర్డినేటర్ కొండా సోంమల్లు, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ జంగ శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు కారుపోతుల వెంకన్న గౌడ్, కోలా శ్రీనివాస్, రాజయ్య, కిష్టయ్య, బయ్యని రాజు, మత్స్యగిరి, అంజయ్య, ఆనందం , అంజయ్య, ఆనందం, అంజయ్య, పాండు, కోఆప్షన్ సభ్యురాలు ఆనందమ్మ, మహిళా విభాగం నాయకురాళ్లు దబ్బెటి శైలజ, కట్ట ఇంద్రజ్యోతి, స్వామిరాయుడు, పురుగుల మల్లయ్య, వెంకన్న, రాజేష్, బుర్ర యాదయ్య, నర్సయ్య పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న కంచర్ల రామకృష్ణారెడ్డి

దివీస్ పరిశ్రమ సహకారం అభినందనీయం

చౌటుప్పల్ : విద్యారంగానికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం నోట్ బుక్స్, బ్యాగులు, వాటర్‌బాటిల్స్, హార్లిక్స్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, ప్రధానోపాధ్యాయుడు గంజి మారయ్య, వైద్యుడు శశిధర్, కల్లూరి సౌజన్య, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, వెంకటేశ్వర్లు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు



స్వామి వారికి మొక్కుబడి సేవలను నిర్వహిస్తున్న భక్తులు



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ సునీత, జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని శ్రీ తిరుమలనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఉదయం చక్రవరి, మొక్కుబడి సేవలను నిర్వహించారు. ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారసింహ చార్యులు స్వామి వారికి దోపోత్సవం నిర్వహించారు.

ఆలయాభివృద్ధికి కృషి చేస్తాం

ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీ తిరుమల నాథ స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా సోమవారం జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డితో కలసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ కొండోజు ఆంజనేయులు రూ. 1లక్ష, ఈసీఐఎల్‌కు చెందిన శ్రీ హనుమా ఫాబ్రికేటర్ యాజమాని పి.అజయ్ భక్తుడు రూ.1లక్ష విరాళాన్ని అభివృద్ధి కమిటీ నిర్వాహకురాలు మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, , ఎంపీపీ సుధీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ బాల్ నర్సింహ, వెంకటేష్ గౌడ్, ఆనంద్, దామోదర్ గౌడ్, గణేష్, బాల్‌రాజ్ గౌడ్, మైలారం రామకృష్ణ, మంజుల రాజన్ నాయక్, ఉపేందర్, మల్లేష్, మహేష్ గౌడ్ , ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, రంగా రామాగౌడ్, గుల్లని మహేష్, జమాలొద్దిన్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,భూపతి శ్రీనివాస రావు,తిర్మణి నాగరాజు గౌడ్, మహేష్, భాను ప్రకాష్, సాయి కుమార్ గౌడ్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

గౌస్‌నగర్‌లో అన్నదానం

భువనగిరి : మండలంలోని గౌస్‌నగర్ గ్రామంలోని పంచతనయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మాస శివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భగత్ యూత్ మాజీ అధ్యక్షుడు పాక జహంగీర్, అన్నదాత ఉపేందర్‌గౌడ్, నాయకులు చీర్క మల్లారెడ్డి, శివ స్వాముల బృందం సభ్యులు బాలరాజు, నరసింహ, బాలరాజ్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, యాదిరెడ్డి, కుమార్‌గౌడ్, మహేష్, మధు, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలి

ఆత్మకూరు(ఎం): ఉపాధిహామీ కూలీలకు వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పల ముత్యాలు, కార్యదర్శి సలిగంజి వీరస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో గాజుల సిద్దులు, మారుపాక వెంకటేష్, అంబోజు రాములు, భాషబోయిన జన్నయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక నాయకుడు తిరందాసు గోపికి నివాళి

భువనగిరిటౌన్ : పట్టణంలోని తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రంలో, సీఐటీయూ కార్యాలయంలో సోమవారం కార్మిక నాయకుడు తిరందాసు గోపి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఆయన చిత్రపటాకి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లేబర్ కోడ్‌లు, కార్మికులపై ప్రభావం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరయ్య, నర్సింహ, చంద్రారెడ్డి, నర్సింహ, వెంకటేష్, రాజేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కార్మిక నాయకుడు తిరందాస్ గోపి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కూరెళ్ల రాములు మాట్లాడుతూ గోపి నిస్వార్థ, నిజాయితీ గల కార్మిక ఉద్యమ నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కూరెళ్ల నరసింహ, మండల కన్వీనర్ సామ శ్రీనివాస్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు కందుకూరి నరసింహ, సహాయ కార్యదర్శి చామకూర వెంకటేషం, కర్నాటి రవి, భీమవరం శ్రీను, దాసరి నరసింహ, కుంచాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : తిరందాసు గోపి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కార్మిక నాయకుడు తిరందాసు గోపి వర్ధంతిని సోమవారం సీపీఎం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహ, చింతకింది పాండు, పాష, యాదయ్య, చంద్రయ్య, సైదులు, మనోజ్‌కుమార్, ప్రకాష్, ముత్యాలు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులను గ్రామ ప్రధాన వీధులగుండా ఊరేగించి ఎదుర్కోలు కార్యక్రమం అనంతరం కల్యాణాన్ని జరిపించారు. క్రిష్టశర్మ అర్చక బృందం స్వామి వారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ పక్షాన పట్టువస్త్రాలు తలంబ్రాలను, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి బంగారు బాషింగాలను సమర్పించారు. 1993–94 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అన్నదానం చేశారు. సోమవారం పార్వతీదేవి అమ్మవారికి పంచామృత అభిషేకాలు చేసి పట్టువస్త్రాలతో అలంకరించారు. కల్యాణ మహోత్సవానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, ఆలయచైర్మన్ వనం సత్తయ్య, మాజీ సర్పంచ్‌లు నారసింహ, సత్తిరెడ్డి, కార్యదర్శి కనుతాల శశిధర్‌రెడ్డి, లింగయ్య, తాటిపాముల స్వామి, ఠాకూర్ బలరాంసింగ్, గంజి రంగయ్య, నర్సింహ, సతీష్, ఆవనగంటి మల్లేశం, మధు, ఉపేంద్రాచారి, సోమయ్య, రాధాశ్రీనివాస్, వినయ్, శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, భిక్షమాచారి పాల్గొన్నారు.



కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఆత్మకూరు(ఎం): వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జయమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నాగేష్, మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, పరకాల అంజయ్య, ముద్దసాని సిద్దులు, పోతగాని మల్లేశం గౌడ్, యాస సుభాష్‌రెడ్డి, ఎలిమినేటి మురళి, నోముల యాదగిరి పాల్గొన్నారు.

గుండాల : అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు పైళ్ల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను సోమవారం పరిశీలించారు. ఆయన వెంట కొముర‌య్య, యేసోబు, కె.సోమసాయిలు, వి.జానయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం): తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

రామన్నపేట : వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలో వడగండ్ల వానతో దెబ్బతిన్న వరిచేలను రైతు సంఘం నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం,గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, ఎర్ర కాటమయ్య, శానగొండ వెంకటేశ్వర్లు, ఎర్ర రవిందర్, పొట్లచెర్వు నాగయ్య, ఆకిటి శ్రీను, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : కొమ్మాయిగూడెంలో వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం: రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా నాయకుడు ఏపూరి సతీష్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. భూగర్భ జలాలు అడుగంటడంతో బోరు బావుల్లో నీళ్ల లేక పొలాలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం



కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

భువనగిరి టౌన్ : నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ అన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీపై ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. లక్షలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంతో పేపర్ లీకేజీ కావడం వల్ల పరీక్షలు రద్దయ్యాయన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో ఎంతటివారున్న కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు ఎడగండ్ల సుధాకర్, గిరీష్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అవేజ్‌చిస్తీ, నాయకులు వినయ్, మహేందర్, వాసుందేవ్‌రెడ్డి, వరుణ్, కొల్లూరి రాజు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు, సీఐటీయూ నాయకులు

సంస్థాన్ నారాయణపురం: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీఓ రాములుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి, రేవనపల్లి లచ్చయ్య, ఏర్పుల సైదులు, మాధవి, అండాలు, లక్ష్మయ్య, క్రాంతి, లింగస్వామి, లక్ష్మమ్మ, సుజాత, భాగ్యమ్మ, రాజు, జయ తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

చౌటుప్పల్ : మండలంలోని మంధోళ్లగూడెం, ఎస్.లింగోటం, తాళ్లసింగారం, రెడ్డిబావి, పంతంగి గ్రామాల్లో వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటపొలాలను సోమవారం వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు ముత్యాల నాగరాజు, కవిత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంతంగి సర్పంచ్ బాత రాజు సత్యం, చిన్నకొండూర్ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, మాజీ ఎంపీటీసీ బూర్గు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, నాంచారిపేట, కదిరేణిగూడెం గ్రామాల్లో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను సోమవారం మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేముల పాండు, రమేష్, శశిధర్‌రెడ్డి, నరేందర్, మోహన్‌రెడ్డి, యాదయ్య, బుగ్గారెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు

నూతన కమిటీ ఎన్నిక

వలిగొండ : మండలంలోని చిత్తాపురం గ్రా మంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పీసరి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొంతం ఎల్ల గౌడ్, నలబోలు భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా చిన్నం స్వామిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సత్తిరెడ్డి, సామ రాం రెడ్డి, నర్సింహ, వెంకన్న, సోమిరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

ఈదురుగాలులు, వడగండ్ల వాన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి ఈదురు గాలులు, వడగండ్ల వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లో వరి పొలాలు, కూరగాయల తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పల్లెర్ల, తుక్కాపురంలో కోళ్ల ఫారాల పైకప్పు సిమెంట్ రేకులు, ఇంటిపైకప్పు సిమెంట్ రేకులు పగిలిపోయాయి. 1500 ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్నాయని వ్యవసాయ అధికారురులు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెందిన రాచమల్ల సాయమ్మ ఇటీవల మృతి చెందింది. మృతురాలి కుటుంబానికి పైళ్ల ఫౌండేషన్ సమకూర్చిన రూ.5 వేల ఆర్థికసాయాన్ని సోమవారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజిరెడ్డి, మల్లారెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్ , మత్స్యగిరి, ధర్మారెడ్డి, కందుల భిక్షం, చిన్నం నగేష్,చంద్రయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని దాతర్‌పల్లి మధిర గ్రామమైన మైలార్ గడ్డ తండాకు చెందిన గొర్రెల కాపరి దీరావత్ నర్సింహ కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సోమవారం రూ. 10000 ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, ఎంపీటీసీ కాల్నె అయిలయ్య, ఉపసర్పంచ్ కాల్నె భాస్కర్ పాల్గొన్నారు.

చలో విద్యుత్ సౌధను జయప్రదం చేయాలి

రామన్నపేట : ఈ నెల 24న టీఎస్‌పీఈజేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో విద్యుత్‌సౌధ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జేఏసీ రాష్ట్ర నాయకుడు సీహెచ్ నరేష్‌కుమార్‌రెడ్డి, జిల్లా చైర్మన్ ఎస్.అమర్‌నాథ్‌లు పిలుపునిచ్చారు. సోమవారం రామన్నపేటలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు జోగుల నర్సింహ, బాలగోని మత్స్యగిరి, గంగుల సోమేశ్వర్‌రెడ్డి, అల్లె రమేష్, ఎండీ జాకీర్, హుస్సేన్, మామిళ్లపల్లి నటరాజ్, సుధాకర్, వెంకటేశం, కల్లూరి నరేష్ పాల్గొన్నారు.

సుద్దాల గ్రామాన్ని మండలం చేయాలని వినతి

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ గ్రామ అఖిలపక్ష నాయకులు సోమవారం తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు సుద్దాల సుధాకర్ తేజకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, అఖిలపక్షం నాయకులు బత్తిని అయిలయ్య, గడ్డమీది పాండరి, అర్జున్, గూడ మధుసూదన్ గౌడ్, మొగులాల్, మల్లయ్య, లక్ష్మణ్, రాజు, అయిలయ్య, కుమార్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.


అయిలి యాదగిరి సేవలు మరువలేనివి

మోటకొండూర్: అయిలి యాదగిరి సీపీఐకి చేసిన సేవలు మరువలేనివని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. యాదగిరి దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అమరేందర్‌రెడ్డి, రత్నాకర్ రావు, వెంకటేష్, రాజయ్య, కనకయ్య పాల్గొన్నారు.

మిషన్ అంత్యోదయపై గ్రామ సభ

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రి గ్రామపంచాయతీ ఆవరణలో మిషన్ అంత్యోదయ అంశంపై గ్రామసభను సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ నవీన్ కుమార్, శ్రీనివాస్, ఏఈఓ ఉమారాణి, రజిని కుమార్,భాగ్య, సరిత పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కమిషనర్ బి.నాగిరెడ్డి

భువనగిరిటౌన్ : శోభ కృత్ నామ సంవత్సర త్రైతసిద్ధాంత క్యాలెండర్‌ను సోమవారం భువనగిరి మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ మొకల అప్పలనాయుడు, త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ అధ్యక్షులు దేవేంద్ర, సభ్యులు ప్రసాద్, లత, ధనలక్ష్మి, లలిత, రేణుక, జయమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం



సీఎం, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు

భువనగిరిటౌన్ : తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు పేస్కేల్ వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ సంఘం నాయకులు సోమవారం సీఎం కేసీఆర్, భువనగిరి, ఆలేరు ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెర్ప్ ఉద్యోగుల జాక్ అధ్యక్షుడు ఎస్‌కే జానీ, మల్లేష్, యాదగిరి, శ్రీనివాస్, కవిత, రమణ పలువురు సెర్ప్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.